


ప్రతి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

శుక్రవారం 19 డిసెంబర్ 2025 - పేజీలు 10

# కేఎల్ వర్సిటీలో రాష్ట్రస్థాయి యువజనోత్సవం-2025 ప్రారంభం



- యువజన ఉత్సవాన్ని ప్రారంభించిన యువజన సర్వీసుల కమిషనర్ ఎస్.భరణి
- సాంస్కృతిక, కళాత్మక, సాహిత్య కార్యక్రమాల్లో విద్యార్థులు
- ఎంపికైన విజేతలకు జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కేఎల్ యూనివర్సిటీ వేదికగా 'యువ 2025' (Yuva 2025) రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని యువజన

వివరాలు 2లో...





# మొక్కలను పరిరక్షించడంలో పార్క్ సిబ్బంది బాధ్యతగా ఉండాలి

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో విస్తృతంగా నాటుతున్న మొక్కలను పరిరక్షించడంలో పార్క్ సిబ్బంది, కార్మికులు భాధ్యతగా ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురు వారం పట్టాభిపురం, బ్రాడీపేట, నెహ్రూ నగర్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృ



వివరాలు 2లో...

# రోడ్డు పక్క పసిపిల్లాడు



తెనాలి, మేజర్ న్యూస్ : రోడ్డుపక్కన ఉన్న చిన్న పిల్లవాడిని గుర్తించిన స్థానికులు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించిన ఘటన బుధవారం రాత్రి తెనాలిలో చోటుచేసుకుంది. త్రీ టౌన్ సీఐ సాంబశివరావు తెలిపిన వివరాలు ప్రకారం చెంచుపేట భాను టీ స్టాల్ ఎదుట రాజారావు, లక్ష్మి దంపతులు టిఫెన్ బండి నిర్వహిస్తున్నారు. ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఓ వ్యక్తి ఏడాదిన్నర వయస్సు ఉన్న చిన్న పిల్లాడిని వదిలివెళ్లాడు. తిరిగి వచ్చి బాలుడిని తీసుకెళతానని భావించారు. రాత్రి తొమ్మిది గంటలు అవుతున్నా ఎవరు రాకపోవడంతో టిఫెన్ బండి నిర్వాహకులు త్రీ టౌన్ పోలీసులకు పిల్లాడిని అప్పగించారు. సీఐ సాంబశివరావు పిల్లాడి తల్లితండ్రుల ఆచూకీ తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఓ మహిళ చిన్న పిల్లాడిని తీసుకుని యడ్లలింగయ్య కాలనీ, చెంచుపేట ప్రాంతాల్లో సంచరించినట్లు గుర్తించారు. పిల్లాడిని పెంచలేను ఎక్కడైనా వదిలేయమని ఓ వ్యక్తి అక్కడ వదిలివెళ్ళినట్లు టిఫెన్ బండి నిర్వాహకులు లక్ష్మి చెప్పినట్లు తెలిపారు. పసిపిల్లాడి తండ్రి పేరు ఏసుబాబు గా చెప్పినట్లు ఆయన తెలిపారు. చివరకు పసిపిల్లాడిని చైల్డ్ వర్కింగ్ కమిటీ బృందం సంరక్షణలో ఉంచారు. పిల్లాడి తల్లితండ్రుల ఆచూకీ తెలిసిన వారు త్రీ టౌన్ పోలీసులను సంప్రదించాలని కోరారు. పసిపిల్లాడిని తల్లితండ్రుల వద్దకు చేర్చేందుకు సీఐ సాంబశివరావు పడ్డ తాపత్రయం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్.వి.ఆర్‌లో బ్యాడ్ గాళ్స్ చిత్రబృందం సందడి



వివరాలు 2లో...

# చేతులెత్తి మొక్కుతున్నా.. చేయూతనివ్వరూ..!

- రెండున్నరేళ్లుగా మంచానికే పరిమితమైన కన్నకొడుకు
- వృద్ధాప్యంతో బాధపడుతూనే అన్నీ తానై సపర్య సేవలు చేస్తోన్న కన్నతల్లి
- సొంతింటి వసతి, వికలాంగ పింఛను మంజూరు చేయించాలని మంత్రి లోకేష్ కు వినతి

మంగళగిరి, మేజర్ న్యూస్: కడుపున పుట్టిన కుమారుడు ఆరోగ్యంగా ఉండాలని, వృద్ధాప్యంలో తమకు అండగా నిలబడాలని తల్లిదండ్రులు కోరుకోవడం సహజమే. కానీ ఆసరాగా ఉండాల్సిన కుమారుడు లేవలేని స్థితిలో మంచాన పడితే, ఆ కన్నతల్లి వ్యథ అంతా ఇంతా కాదు. కనీసం కన్న కొడుకు మందుల ఖర్చుల కైనా డబ్బులు లేక కన్నీటి పర్యంతమవుతోంది. తన కుమారుడి వైద్యం కోసం ఆపన్న హస్తం అందించడంతో పాటు దివ్యాంగుల



వివరాలు 2లో...

# కేఎల్ వర్సిటీలో రాష్ట్రస్థాయి యువజనోత్సవం-2025 ప్రారంభం

మొదటి పేజీ తరువాయి



సర్వీసుల శాఖ కమిషనర్ ఎస్. భరణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నైపుణ్యానికి అవకాశం అవసరం, కలలకు మార్గదర్శకత్వం అవసరం. సవాళ్ళను అధిగమనించి అందంగా నిర్మించుకోగలమని, అలా భవిష్యత్తుని అందంగా నిర్మించుకోవాలని కలలు కంటున్న యువతకు మార్గనిర్దేశం చేయాలనే లక్ష్యం తో పాటు యువతలో ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి సరైన వేదికను కల్పించడమే యువ 2025 ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన యువతను జాతీయ యువజనోత్సవాలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ ఏడాది యువ 2025 లో భాగంగా వివిధ రకాల పోటీలతో పాటు యూత్-కాన్ , యూత్ ఛేంజ్‌మేకర్ టాక్స్ యువ సంకల్ప వంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రతిభావంతులను రాష్ట్ర యువతతో అనుసంధానం చేయడానికి 'గ్లోబల్ దయాస్పోరా కనెక్ట్' కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. తద్వారా యువతకు అంతర్జాతీయ స్థాయి మెంటార్‌షిప్ అందుతుందన్నారు. యువత అధికారిక వ్యవస్థలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా సివిల్ సర్వీసెస్ కెరీర్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు పి 4 పద్ధతిలో సి ఐ ఐ, విన్ వంటి సంస్థల భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ యువతను ప్రపంచ స్థాయి విజేతలుగా తీర్చిదిద్దడమే ఈ 'యువ 2025' లక్ష్యమని యువజన సర్వీసుల శాఖ కమిషనర్ ఎస్. భరణి కోరారు. కార్యక్రమంలో భాగంగా రష్యన్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ కల్చర్ ప్రతినిధి అంటాష్య ఇలుషినా మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొనడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని, తాను ఢిల్లీ కేంద్రంగా పనిచేసే రష్యన్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ కల్చర్ ప్రతినిధినని, ఈ సంస్థకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో శాఖలు ఉన్నాయని పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత యువత ఎక్కువగా ఉన్న దేశమని, ఇక్కడ మిలియన్ల కొద్దీ యువత ఉన్నారని ఆమె కొనియాడారు. రష్యన్ యువత భారతీయ యువత నుండి చాలా నేర్చుకుంటారని చెప్పారు. కే ఎల్ విశ్వవిద్యాలయం వేదికగా ఏర్పాటు చేసిన ఈ యువ 2025 ద్వారా విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి దోహదపడుతుందన్నారు. యువ 2025 లో భాగంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి విద్యార్థులు పలు జానపద నృత్యాలను ప్రదర్శించబోతున్నారు. అత్యుత్తమ ప్రదర్శన



కనబరిచిన వారికీ యువ 2025 ముగింపు నాడు బహుమతులను ప్రధానం చేయనున్నారు. ఇవే కాకుండా వ్యాపార మెళుకువలకు సంబంధించిన చర్చలు, వివిధ రంగాలలో నిష్ణాతులైన వారితో విద్యార్థులు ముఖాముఖీ నిర్వహించి వారి భవిష్యత్తు ప్రణాళికలకు సంబంధించిన విషయాలపై చర్చలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, స్టూడెంట్ యాక్టివిటీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సాయి విజయ్, యువజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ప్రసాద్, వివిధ రంగాల్లో నిష్ణాతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ లో బ్యాడ్ గాళ్స్ చిత్రబృందం సందడి

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** పూర్తి స్థాయి కామెడీతో పాటు సామాజిక సందేశాన్ని అందించే చిత్రంగా 'బ్యాడ్ గాళ్స్' ప్రేక్షకులను అలరించనుందని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఫణి ప్రదీప్ ధూళిపూడి దర్శకత్వంలో ఇటీవల చిత్ర షూటింగ్ పూర్తిచేసుకున్న 'బ్యాడ్ గాళ్స్' చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా గురువారం నాడు కళాశాలను సందర్శించిన చిత్ర బృందం విద్యార్థులతో ముచ్చటించి, తమ సినీ అనుభవాలను పంచుకుంది. విద్యార్థులతో కలిసి నృత్య ప్రదర్శనలో పాల్గొని కళాశాల ఆవరణను ఉత్సాహంతో నింపింది. ప్రముఖ సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, ఆస్కార్ విజేత చంద్రబోస్ పాటలకు సాహిత్యం అందించగా, అంచల్, పాయల్, మొయిన్ , రోహన్, హీరో హీరోయిన్లుగా ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి రేణు దేశాయ్ హెల్త్ మినిస్టర్ రేణుకగా కీలక పాత్రలో కనిపించనున్నారు. సాంకేతిక యుగంలో యువత దుష్ప్రభావాలకు లోనుకాకుండా మేలు కలిగించే చిత్రాలను తెరకెక్కించడం చిత్ర పరిశ్రమ సామాజిక బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. మంచి కథతో కూడిన వినోదాత్మక, సందేశాత్మక చిత్రాలకు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ ఉంటుందని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ %డ% ఆర్%డ%డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, ఫైనాన్స్ %డ% అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కల్చరల్ కమిటీ కన్వీనర్ రంగారాయ చౌదరి పాల్గొని చిత్ర బృంద సభ్యులను అభినందించారు. 'బ్యాడ్ గాళ్స్' చిత్రం ఘన విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## మొక్కలను పరిరక్షించడంలో పార్క్ సిబ్బంది బాధ్యతగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ద్ది పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుకై వార్డ్ ల వారీగా డివైడర్లు, రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. నూతనంగా నిర్మాణం చేసే రోడ్ల పక్కన మొక్కలు నాటెందుకు వీలుగా రింగ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మొక్కలకు ప్రతి రోజు నీరు పోయడం, డివైడర్లలోని పిచ్చి మొక్కలను శుభ్రం చేస్తూ పచ్చదనంను పెంచడానికి పార్క్ కార్మికులు, సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. పట్టాభిపురం రోడ్ ఆక్రమణలను గమనించి, వాటి పట్ల ఉదాశీనత పనికిరాదని, తక్షణం తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శంకర్ విలాస్ వంతెన పనుల వలన పెరుగుతున్నట్రాఫిక్ సమస్య ఆక్రమణల వలన మరింత జటిలంగా మారుతుందన్నారు. ప్రజారోగ్య కార్మికులు విధులు నిర్వహించే సమయంలో కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో ఉండడం లేదని గమనిస్తున్నామని, శుక్రవారం నుండి అలా గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. లాడ్జి సెంటర్ నుండి ఎల్‌ఈఎం స్కూల్ కి వెళ్లేదారిలో చేపట్టిన ఫ్లేవర్ బ్లాక్స్ ఏర్పాటు పనులు మందకొండిగా సాగడం, క్యూరింగ్ చేయకపోవడంపై ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి, 2 రోజుల్లో పనులు పూర్తి కావాలని ఆదేశించారు. నెహ్రూ నగర్ రిజర్వాయర్ త్రాగునీటిలో క్లోరిన్ తనిఖీ చేసి, రిజర్వాయర్లను నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయాలని, చేసిన, తదుపరి చేయాల్సిన తేదీలతో బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నాజ్ సెంటర్ లోని పబ్లిక్ టాయ్ లెట్స్ ని తనిఖీ చేసి, పరిశుభ్రంగా నిర్వహించాలని, ఫిర్యాదుల పుస్తకం పెట్టాలన్నారు. పర్యటనలో ఈఈ వేణుగోపాల్, డిఈఈలు కళ్యాణరావు, హనీఫ్, ఎస్ఎస్ లు ప్రసాద్, సాంబయ్య,ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 75త్యాళ్లూరు పీహెచ్సీలో ఘనంగా సెమిక్రిస్మస్ వేడుకలు

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** జగతికి శాంతి సందేశాన్ని అందించిన కరుణామయుడు ఏసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని బలుసుపాడు ఇమ్మానియేల్ ఇంటర్నేషనల్ మినిస్ట్రర్ చర్చి ఫాస్టర్ శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం 75 త్యాళ్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పిహెచ్సి వైద్యులు ఆదిత్య, వెలుగొండారెడ్డి, అత్తలూరు పిహెచ్సి వైద్యులు శివరత్నకుమార్, ఇన్చార్జ్ ఏ ఎం ఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ దిలీప్ కుమార్ తో కలసి కేకు కోసి సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఫాస్టర్ శ్రావణ్ కుమార్ క్రిస్మస్ ప్రాముఖ్యతను, ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం వైద్య సిబ్బందితో కలసి సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.



## చేతులెత్తి మొక్కుతున్నా.. చేయూతనివ్వరూ..!

మొదటి పేజీ తరువాయి

పింఛను, సొంతింటి వసతిని కల్పించాలని వేడుకొంటోంది. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజ కు చెందిన మోదుగుల సుబ్బారావు -రత్నకుమారి దంపతులకు మోదుగుల వెంకట్రావు (43) ఒక్కగానొక్క కుమారుడు. పేదరికంతో బాధ పడుతూనే కుమారుడు వెంకట్రావును చినకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకూ చదివించారు. తరువాత ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. వెంకట్రావు అదే గ్రామానికి చెందిన అరుణ అనే మహిళతో గత కొన్నేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె, కుమారుడు కలరు. ఈ నేపథ్యంలో గత ఐదేళ్ల క్రితం భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు చోటుచేసుకోవడంతో భార్య అరుణ తన ఇద్దరి పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో భర్త వెంకట్రావు తల్లి రత్నకుమారి వద్దనే ఉంటున్నాడు.




### రోడ్డు ప్రమాదంలో మంచానికే పరిమితం

వృద్ధాప్యంలో కన్నతల్లికి ఆసరాగా నిలవాల్సిన కుమారుడు వెంకట్రావుపై విధి పగబట్టింది. భార్య, పిల్లలు దూరమై మానసికంగా బాధపడుతున్న తరుణంలో గత రెండున్నరేళ్ల క్రితం మంగళగిరి ఆటోనగర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై వెన్నుపూస దెబ్బతింది. ఆపరేషన్ చేయించుకున్నా ఎటువంటి ఫలితం లేక మంచానికే పరిమితమయ్యాడు. మెరుగైన వైద్యం చేయించుకోవాలన్నా ఆర్థిక పరిస్థితి లేకుండా పోయింది. కన్నతల్లికి వచ్చే పింఛను తోనే కాలం వెళ్లదీస్తున్నారు. మంచానికే పరిమితమైన తన కుమారుడికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు 90% వికలాంగ శాతం ఉన్నట్లుగా నిర్ధారించి సదరమ్ సర్టిఫికెట్ మంజూరు చేశారని తల్లి రత్నకుమారి తెలిపారు. తనకు వచ్చే పింఛను సొమ్ములో సగం పింఛను ఇంటి అద్దెకే సరిపోతోందని, మిగిలిన సగం పింఛనుతో జీవనం గడవక ఇబ్బంది పడుతున్నట్లు వాపోయింది. తన కుమారుడికి దివ్యాంగుల పింఛను మంజూరు చేయడంతో పాటు సొంతింటి వసతిని కల్పించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ను వేడుకొంటోంది.

## క్రిస్మస్ క్యాండిల్స్ ర్యాలీ

**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించుకుంటున్నారు. మండల కేంద్రమైన మాచవరం మేజర్ గ్రామపంచాయతీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో క్రీస్తులోత్రం చర్చి పాస్టర్ రెవరెండ్ వై ప్రభాకర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ క్యారీల్స్ గురువారం నిర్వహించడం జరిగింది. క్రిస్మస్ క్యాండిల్స్ ర్యాలీని పురస్కరించుకొని పాస్టర్ రెవరెండ్ వై . ప్రభాకర్ రావు మాట్లాడుతూ క్రీస్తు నేడు పుట్టెను , నేడు రక్షకుడు మన కొరకు పుట్టి ఉన్నాడు అని గ్రామ పురవీధుల్లో దైవ సందేశాన్ని తెలియజేస్తూ ర్యాలీని నిర్మించాడు జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ అమ్మ సోనీ సోనీ , డెలికేట్ రాగిడి చిన్న సైదులు, పి.సి.సి మెంబర్లు,, సంఘ పెద్దలు స్త్రీల సమాజం సండే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల పెన్షనర్లు అప్రమత్తంగా ఉండాలి

– పల్నాడు జిల్లా పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు మానం సుబ్బారావు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల పెన్షనర్స్ జాగరుకులై ఉండాలని పల్నాడు జిల్లా పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు మానం సుబ్బారావు అన్నారు. పట్టణంలోఎన్జీవోస్ హోమ్ ఆవరణంలో జక్కుల లక్ష్మీనారాయణ అధ్యక్షతన పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ జిల్లా నాయకులు మానం సుబ్బారావు, సిసి ఆదెయ్య ఎం ఎస్ ఆర్ కే ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ పొందడానికి మూలకారకుడు నకారా అని జిల్లా పెన్షనర్స్ అధ్యక్షులు మానం సుబ్బా రావు అన్నారు. పెన్షనర్స్ అందరూ కార్యాలయ సేవలు పొందాలని ప్రధాన కార్యదర్శి కె.బీ.ఆర్.జె ప్రసాద్ తెలియజేశారు. చంద్రయ్య గద్దె మురహరిరావు, టి ఎస్ ఆర్ ఆంజనేయులు, వై. వెంకటేశ్వరరావు, రంగారెడ్డి, ప్రభుదాసు, కైపు భాస్కరరెడ్డి, రామకోటయ్య, సుబ్బారావు, వెంకట్రావు, శృంగారం, జయసుల్లా, నాసరయ్య జగన్నాథ నాయుడు సుందర సింగ్, మొహిద్దిన్, వెంకటాద్రి, మంచికంటి, మల్లేశ్వరరావు కమలాకర్ రావు తదితరులు ప్రసంగించారు. పోతులూరయ్య ఆధ్వర్యంలో 75 సంవత్సరములు నిండిన పెన్షనర్స్ కు సన్మానం చేయబడింది వారిలో కుటుంబరావు జోజి రెడ్డి, లక్ష్మీ తులసమ్మ,, అన్నపూర్ణదేవి, ఆగష్టినా, శ్రీనివాసరావు, జానకీదేవి, వున్నారు.

# వృద్ధులకు వస్త్రాలను బహుకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామాంజనేయులు



**వినుకొండ మేజర్ న్యూస్:** గురువారం రోజు నిర్వహించిన వేల్పూరు గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని గ్రామంలోని వృద్ధులు, మహిళలకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బోయపాటి రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మమేకమై క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వృద్ధులు, మహిళలతో పాటు పిల్లలను కూడా స్నేహపూర్వకంగా పలకరించి, పిల్లలను మంచి విద్యతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతో ముఖ్యమని, చదువే వారి భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని వివరించారు. గ్రామంలోని విద్యార్థులకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని, వారి భవిష్యత్తుకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చి, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించింది. ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రామాంజనేయులు తెలిపారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకంగా స్వాగతిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# తెదేపా కార్యకర్తకు ధీమానిస్తున్న బీమా

– శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ
– ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు పంపిణీ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. గురువారం ప్రమాదవశాస్తూ మృతి చెందిన రాజుపాలెం మండలం నెమలిపూరి గ్రామానికి చెందిన కార్యకర్తలు హర్షదుల్లా దూదేకుల కుటుంబాలకు రూ. 5 లక్షల చెక్కును శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పంపిణీ చేశారు.మృతులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండడంతో టిడివి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని అయన అందించారు.కార్యకర్తల సంక్షేమం కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని వారికి అండగా నిలిచేందుకు బీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు.ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు

## సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజా, అపరిష్కృత సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకుంటానని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.గురువారం ఆయన కార్యాలయంలో ప్రజాదర్బార్ ను నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు . గృహ,పెన్షన్, వైద్యం ఇతర సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు మస్తాన్ వలి, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

# వెల్లటూరులో పబ్లిక్ అవేర్నెస్ ప్రోగ్రాం



**బొల్లపల్లి, మేజర్ న్యూస్:** గురువారం వెల్లటూరు గ్రామంలో వినుకొండ రూరల్ సీఐ బ్రహ్మయ్య మరియు బొల్లపల్లి మండల ఎస్సై షామీర్ భాష సమక్షంలో పబ్లిక్ తో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది వెల్లటూరు గ్రామాలలో ఫ్యాక్షన్ లేకుండా ఎటువంటి గొడవలకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని మరియు సైబర్ నేరాల గురించి కొత్త చట్టాల గురించి మైనర్ పిల్లలపై జరుగు నేరాల గురించి ఫోక్సు చట్టం గురించి మరియు రోడ్డు భద్రత లో భాగంగా ద్విచక్ర వాహనాలు నడుపు వారందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం త్రాగి వాహనాలు నడపరాదని డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, మైనర్ పిల్లలకు టూ వీలర్స్ ఇవ్వకూడదని అదేవిధంగా ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరి అని, గ్రామాలలో ఎక్కడన్నా గంజాయి సేవించడం గాని గ్రామానికి దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో గంజాయి మొక్కలను పెంచడం గాని ఎవరికైనా తెలిసిన వెంటనే మాకు తెలియజేస్తే వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ప్రజలకు వినుకొండ రూరల్ సిఐ అయినా బ్రహ్మయ్య మరియు బొల్లాపల్లి ఎస్సై సమీర్ భాష తెలియజేశారు అట్టి వివరములు తెలియచేయాలి అనుకున్న వారు ఎవరైనా సరే సిఐ నెంబర్: 9440796226 ఎస్సై నెంబర్: 9440796249ను సంప్రదించగలరు.

# ఆధార్ శిబిరం ఏర్పాటు

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** విద్యార్థుల కోసం కొల్లిపర పరిధిలోని పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. ఐదు నుంచి 15 సంవత్సరాలలో విద్యార్థులు బయోమెట్రిక్ అప్డేట్ విధిగా చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హౌసింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం గుదిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గత నెల రోజుల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా గుదిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీలో అంతర్గత రహదారులు లేకపోవడం వర్షాకాలంలో బురదతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని సైడ్ కాలువలు నిర్మాణం లేకపోవడం వలన ఇంటిలోవాడుకున్న నీరు మొత్తం రోడ్ల మీదకు వచ్చి మురుగునీరు దోమల తో అల్లాడుతున్నామన్నారు. కనీసం దోమలమందైన పిచికారీ చేయించలేదని ఆయన పేర్కొన్నారు. అధికారులు స్పందించి సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రెహానా తిరుపతమ్మ దుర్గ భవాని శ్రీలత వెంకటలక్ష్మి కాలనీవాసులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** చోరీ కేసులో ఓ యువకుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. కొలిపర ఎస్ఐ కోటేశ్వరావు తెలిపిన వివరాలు ప్రకారం కొల్లిపర గ్రామానికి చెందిన షేక్ ఫేక్ ఫేషావలి ఈనెల 12వ తేదీ రాత్రి కొల్లిపర గ్రామంలో వరుస దొంగతనాలకు పాల్పడగా జొన్నల జాన్ రెడ్డి పుల్లారావు విద్యాసాగర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దర్యాప్తు ప్రారంభించగా ఇంట్లో ఉన్నాడనే సమాచారంతో అతనిని అరెస్టు చేసి ముద్దాయి దొంగలించిన వస్తువులు లాప్టాప్ ఫోను వెండి రింగు బ్రాస్లెట్ వంటివి రికవరీ చేసినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో పేకాట ఆడుతున్న 5 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 7400 నగదు, 3 సెల్ ఫోన్స్ స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయడమైనదని కొలిపర ఎస్సై కోటేశ్వరరావు ఆదివారం తెలిపారు.

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కొల్లిపురం మండలం దావులూరు గ్రామంలో పేకాట ఆడుతున్న 5 గురుని మంగళవారం అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ 6 వేలు నగదు, సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

# పిడపర్రులో పొలం పిలుస్తోంది

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం పిడపర్రు గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం భాగంగా రైతు సోదరులకు శుభవార్త యూరియా మీ చెంతకు కార్యక్రమం నిర్వహించారు యూరియాఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి %ఙీ%. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అధికంగా యూరియా వాడటం వల్ల నష్టాలను గురించి తెలియచేశారు మండలం లో తగినంత యూరియా అందుబాటులో ఉందనీ ఎవరు ఆందోళనచెందవలసిన అవసరం లేదని తెలియ చేశారు ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాలకు లకు 113 టన్నుల యూరియా అందించామని ఇంకా యూరియా స్టాక్ ఇండెంట్ పంపాలని అన్ని ఆర్ ఎస్ కె లకు స్టాక్ వస్తుందని తెలిపారు. పంటలో పైపాటుగా యూరియా బదులు నానో యూరియా, డీఏపీ వాడకం, సత్రజని భాస్వరం పొటాష్ కి బదులుగా జీవన ఎరువులు అయినటువంటి పిఎస్బి , కీఎస్బీఎస్బీ ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయంలోనే అన్నక్యాంటీన్లల్లో ఆహార సరఫరా చేయాలి

– నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అన్నక్యాంటీన్లల్లో ఆహార సరఫరాకి నిర్దేశిత సమయాన్ని పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. గురువారం పల్నాడు బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో నాణ్యమైన, రుచికరమైన ఆహారం కేవలం రూ.5 అందించడంపై పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. క్యాంటీన్లలో సమయపాలన పాటించాలన్నారు. ఆహారం అందించే పాత్రలు, ప్లేట్ లు శుభ్రంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రధానంగా ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని ఆదేశించారు.

# ఫిజియోథెరపీ నేటి వైద్య విధానాల్లో కీలక పాత్ర: ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు ఏసీ కాలేజ్ ఆఫ్ లా క్యాంపస్ నందు ఉన్న కుగ్లర్ మెమోరియల్ ఫిజియోథెరపీ డిగ్రీ కాలేజ్ లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే సెమీ క్రిస్మస్ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఫిజియోథెరపీ అనేది నేటి వైద్య విధానాల్లో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంటోందని స్పష్టం చేశారు. పోస్ట్ సర్జరీ అయినా, ప్రీ సర్జరీ అయినా మందులు లేకుండా, సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా చికిత్స అందించే విధానాల్లో ఆక్యుపంక్చర్‌తో పాటు ఫిజియోథెరపీ ముందంజలో ఉందన్నారు. ఈ రంగానికి సమాజంలో ఆదరణ రోజురోజుకు పెరుగుతోందని, ఏఐజి, కిమ్స్ వంటి పెద్ద ఆసుపత్రుల్లో కూడా ఫిజియోథెరపీ విభాగాలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో ఫిజియోథెరపీ విద్యార్థులు, డాక్టర్లకు మంచి భవిష్యత్తు ఉందని, ఈ రంగంలో 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న బెంజమిన్ అనేక మంది నైపుణ్యం కలిగిన ఫిజియోథెరపీ డాక్టర్లను సమాజానికి అందిస్తున్నారని ప్రశంసించారు. ఇప్పటికే ఎంతోమందిని గొప్ప వైద్యులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి సేవ చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు "కేర్ విత్ కంపాషన్" అనే నినాదాన్ని గుర్తుచేస్తూ, వైద్య వృత్తిని కేవలం సంపాదన మార్గంగా కాకుండా సమాజానికి సేవ చేసే దృక్పథంతో చేపడితే తప్పకుండా మంచి గుర్తింపు, గౌరవం లభిస్తాయని సూచించారు. ఇలాంటి మంచి విద్యాసంస్థలు ఉన్నంతకాలం సమాజానికి నైపుణ్యం కలిగిన ఉత్తమ డాక్టర్లు లభిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, మరోసారి బెంజమిన్ కి, ప్రశాంతికి, కాలేజ్ స్టాఫ్‌కు, అలాగే కుగ్లర్ ఫిజియోథెరపీ కళాశాల విద్యార్థులందరికీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్,గళ్ళా రామచంద్రరావు మొదలైన వారు పాల్గొన్నారు.




## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ పట్టా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ గుంటుపల్లి గంగా ప్రసాద్ పీహెచ్‌డీ పట్టా సాధించారని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ, గుంటుపల్లి గంగా ప్రసాద్ " అడాప్టివ్ రౌటింగ్ టెక్నిక్స్ ఫర్ మొబైల్ అడహాక్ నెట్‌వర్క్స్ విత్ అన్‌స్టేబుల్ లింక్స్ " అనే అంశంపై విస్తృతమైన పరిశోధన నిర్వహించి, విజయవంతంగా డాక్టరేట్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ పరిశోధనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈసీఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ బీ. సీతారామాంజనేయులు గైడ్‌గా వ్యవహరించినట్లు తెలిపారు. మొబైల్ అడహాక్ నెట్‌వర్క్స్‌లో లింక్ అస్థిరత వల్ల ఏర్పడే సమస్యలను అధిగమించేందుకు కొత్త రకమైన అడాప్టివ్ రౌటింగ్ విధానాలను ఈ పరిశోధనలో ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలు వైర్‌లెస్ కమ్యూనికేషన్, డిఫెన్స్ నెట్‌వర్క్స్, ఐఓటీ, ఎమర్జెన్సీ కమ్యూనికేషన్ సిస్టమ్స్ వంటి అనేక రంగాలకు ఉపయోగకరంగా ఉండనున్నాయని వివరించారు. పీహెచ్‌డీ పట్టా సాధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గుంటుపల్లి గంగా ప్రసాద్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు హృదయపూర్వకంగా అభినందించారు.

# తోటివారిపట్ల ప్రేమతో నడుచుకోవడమే క్రీస్తు మార్గం

### – గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** తోటి వారి పట్ల ప్రేమ పూర్వకంగా నడుచుకోవటమే క్రీస్తు చెప్పిన మార్గమని, క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరిగే పండుగని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పట్టణం ఐ ఎం ఏ ఫంక్షన్ హాల్ లో పట్టణ పాస్టర్లు ఏర్పాటు చేసిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కొన్ని పండుగలు కొన్ని ప్రాంతాలకే పరిమితం అవుతాయని క్రీస్తు పుట్టినరోజు వేడుకలు మాత్రం ప్రపంచవ్యాప్తంగా జరుగుతాయన్నారు. క్రీస్తు బోధనలు నేటి తరానికీ అనుసరణీయమన్నారు. సంఘ కాపరులు ఈ మార్గంలో మీ సంఘస్తులను నడిపించాలని ఆయన కోరారు.నాయకులు దరువూరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చుక్క పాల్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో కెవి భాస్కర్ రెడ్డి. కె. శ్రీనివాసరావు. రాజు. సిహెచ్ శ్రీనివాసరావు. మస్తాన్ వలి అంబిక, గ్రేస్ టీవీ బాధ్యులు చంద్రన్,వివిధ హోదాల్లో వున్న నాయకులు కార్యకర్తలు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్ మనకు ఆదర్శం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు చౌత్ర సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి కెరియర్ గైడెన్స్ ఎక్స్పో ఎగ్జిబిషన్ జరిగినది. ముఖ్య అతిథిగా విచ్చేసిన జి సి డి ఓ సుజాత మాట్లాడుతూ అబ్దుల్ కలాం విద్యార్థులు కలలు కనండి కలలను సహకారం చేసుకోండిచెప్పినట్లు విద్యార్థులందరూ ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో తమ తమ స్థాయిలో ఏ దిశగా పయనించాలో తెలుసుకోవడానికి ఈ కెరియర్ గైడెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులు వారి అభీష్టమునకు సంబంధించిన వివిధ వేషాలలో రావడం ఆ స్థాయిలో వారు ప్రదర్శన ఇవ్వడం ఎంతో అభినందనీయమని, విద్యార్థులకు చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉన్నదని ఆ దిశగా ప్రభుత్వం కూడా ఎన్నో పథకాలు మహిళల కొరకు కేటాయించటం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ నరసరావుపేట గా తీర్చి దిద్దటమే నా బాధ్యత

### – ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ దేశవ్యాప్తంగా పరిశుభ్రతను ప్రజా ఉద్యమం గా మార్చింది. మహాత్మా గాంధీ కల లుగన్న స్వచ్ఛ భారతాన్ని సాకారం చేయడానికి 2014లో ప్రారం భమైన ఈ మిషన్, ఘన వ్యర్థ నిర్వహణ, మరుగు దొడ్ల నిర్మాణం, పరిశుభ్రత అవగాహనపై దృష్టి సారించి దేశాన్ని మార్చేస్తోం ది. ఆంధ్రప్రదేశ్ లోనూ స్వచ్ఛ భారత్‌ను అనుస రించి స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరాలు, గ్రామాల్లో శు భ్రతా కార్యక్రమాలు నిరంతరం జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలో గురువారం నరసరావు పేట కోర్టు ఆవరణలో శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమాన్ని నేరుగా పర్యవేక్షించారు. జేసీబీ యంత్రాలు, కార్మికుల సహకారంతో చెత్త, రాళ్లు, పిచ్చి మొక్కలను తొలగించి కోర్టు ఆవరణను పరిశు భ్రంగా తీర్చిదిద్దారు. శుభ్రతా కార్యక్రమం అనంతరం డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోర్టు ప్రాంగణంలోని టెన్నిస్ కోర్టులో టెన్నిస్ ఆడుతూ సరదాగా గడిపారు. ఆ తర్వాత మార్కెట్ సెంటర్‌లో చిరు వ్యాపారులను పలకరించి, వారి సమస్యలను తెలుసుకున్నా రు. మీకు నేనున్నాను అంటూ భరోసా ఇచ్చి ప్రజలకు దగ్గరయ్యారు. స్వచ్ఛ భారత్ – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతను జీవనశైలిగా మార్చేందుకు డాక్టర్ చదలవాడ అరవింద బాబు చేపట్టిన చొరవ స్థానికుల నుంచి హర్షధ్వానాలు అందుకుంటోంది. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించా లని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేదవాడిని గొప్పవాడిగా మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పేదవాడిని గొప్పవాడుగా మార్చే శక్తి చదువుకి మాత్రమే ఉందని 75 తాళ్లూరు ఆరోగ్య కేంద్రం విస్తరణాధికారి దుర్గ అన్నారు. గురువారం పట్టణంలోని బిసి సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహమునందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో తల్లిదండ్రులు లేని విద్యార్థినిలకు చలికోట్లు పంపిణీ. హెచ్ ఈ దుర్గ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ మంచి ఆహారపు అలవాట్లను కలిగి ఉండి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నట్లయితే రక్తహీనత సమస్యను అధిగ మించవచ్చున్నారు. తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అంకాళ్ల ప్రభుదాసు మాట్లాడుతూ ఉన్నత స్థితిని చేరుకున్న మహిళలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ ఇప్పటివరకు దాతల సహకారంతో అచ్చంపేట క్రోసూరు మాదల చిలకలూరిపేట తదితర ప్రాంతాలలో విద్యార్థులకు చలి కోట్లు అందజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమానికి హాస్టల్ అధికారి ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు. గాయత్రి హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు శ్రీలత , విద్యార్థినులు పాల్గొన్నారు.

# 740 జీ ఓ ని అతిక్రమించి నల్లబర్లీ పొగాకు సాగు చేస్తే కఠిన చర్యలు

### – జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నల్లబర్లీ పొగాకు సాగును ప్రభుత్వం నిషేధించిందని, రైతులు ఎవరు నల్లబర్లీ సాగు చేయవద్దని జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి తెలిపారు. మండల టాస్కోఫోర్స్ టీం , ఆర్ఎస్కె సిబ్బంది ద్వారా నల్ల బర్లి సాగు చేయరాదని శిక్షణా కార్యక్రమాలు, కరపత్రాలు పంపిణీ, వివిధ మాధ్యమాల ద్వారా రైతులకు తెలియపరచినప్పటికీ ఇంకా కొంతమంది రైతులు నల్ల బర్లీ సాగు చేస్తున్నారు అని సమాచారం అందడంతో గురువారం పెదనందిపాడు మండలం వరగాని, ప్రత్తిపాడు మండలం మల్లాయపాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పర్యటించి రైతుల పేర్లను సేకరించి జిల్లా టాస్క్ ఫోర్స్ టీంకు పంపించడం జరుగుతుందని వారు తీసుకునే చర్యలు కు బాధ్యులు అవుతారని తెలిపారు. ఎవరు కూడా నల్లబర్లీ పొగాకు సాగు చేయరాదని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ మేనేజర్ నరసింహారెడ్డి, గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ మోహన్ రావు మోహన్ రావు, మండల తహసిల్దార్ హేనప్రియా రైతులు పాల్గొన్నారు.

## యాప్ ద్వారా పంచాయతీ సేవలు

**తెనాలి మేజర్ న్యూస్ :** పంచాయతీ కార్యాలయం అందించే అన్ని సేవలు ఒకే యాప్ లో వినియోగించవచ్చని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం నూతనంగా రూపొందించిన యాప్ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కొల్లిపర గ్రామపంచాయతీ మంచినీటి వాటర్ ట్యాంకు నీటి నమూనాలను సేకరించి పరిశుభ్రతను పరిశీలించి యాప్ లో పొందుపరిచారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తాడేపల్లి పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయంలోని అసిస్టెంట్ డైరెక్టర్ సాయిలహరి టీమ్ సభ్యులు నాగేంద్ర రవికుమార్ డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్ పంచాయతీ కార్యదర్శి అలకనంద పాల్గొన్నారు.

## కోడిపందేల నిర్వాహకులు అరెస్ట్

**కొల్లిపర మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం అత్తోట గ్రామం పొలాలలో కోడిపందేలు నిర్వహిస్తున్న 6 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 2300 నగదు 6 మోటార్ సైకిళ్ళు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు కొలిపర ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

## అగ్నిప్రమాద బాధితులకు సామాగ్రి పంపిణీ

**కొల్లిపర మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధమైన ఘటన కొల్లిపర మండలం దావులూరు పాలెం గ్రామం లో జరిగింది. గ్రామానికి చెందిన దేవరకొండ మరియమ్మ ఆమె కుమార్తె మిద్దె నగ్మాకు చెందిన పూరిళ్లు పూర్తిగా దగ్ధం కాగా ఆ సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు. దావులూరు పాలెం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు రెడ్ క్రాస్ తెనాలి వారి తరపున ఇంచార్జ్ తహసీల్దార్గో పాలకృష్ణ చేతులమీదుగా వంట సామాగ్రి పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజేష్ ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమం



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో జీవ సిలింద్ర నాశిని అయిన ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి తో అభివృద్ధి చేయడంపై డెమోను నిర్వహించారు. జీవ సిలింద్ర నాసిని వాడకం వల్ల నేల ద్వారా వ్యాప్తి చెందే వివిధ తెగుళ్ళ సమర్థవంతంగా అరికట్ట గలమని రైతులకు తెలియజేశారు. జొన్న మొక్కజొన్న అపరాలు ఒక కిలో విత్తనాన్ని ఐదు నుండి ఎనిమిది గ్రాముల ట్రైకోడెర్మా విరి డి తో కలిపి శుద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ విధంగా విత్తన శుద్ధి వలన నేలలో సేంద్రియ పదార్థం పెరుగుతుందని తద్వారా నేల ఆరోగ్యం పెంపొందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ డివిజన్ ఇంచార్జ్ ఏ డి ఏ ఆర్ విజయ్ బాబు, వి ఏ ఏ బాలచంద్రశేఖర్, విహెచ్ఏ ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తుములూరులో పింఛన్ల పంపిణీ

**కొల్లిపర మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఓ యజ్ఞంలో సాగుతుందని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. కొల్లిపర మండలం తూములూరు గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెన్రీ క్రిష్టినాతో కలిసి ఆయన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తున్నదన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్పన్ కత్తెర హెంద్రీ క్రిష్టినా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ గా అమలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమవరపు చిన్న కోటిరెడ్డి పార్టీ నాయకులు వంగ సాంబి రెడ్డి కంచర్ల అమృతరాజు కత్తెర సురేష్ కొలికోటిరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుపై అవగాహన సదస్సు

**కొల్లిపర మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం అత్తోట గ్రామము లో సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు ట్రాక్టర్లు వ్యవసాయ యంత్ర పరికరాలు ,డ్రోన్లు ,బయో ఫెస్టిసైడ్స్ పాల ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లు గణనీయంగా తగ్గించినట్లు తెలిపారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా ద్వారా రైతులకు హెక్టారుకు రూ. 1700 నుంచి రూ. 5000 వరకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ రంగంలో స్వయం ఉపాధి బలోపేతం చేయాలి

### - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర (సాసా) కార్యక్రమం శనివారం పర్యావరణ రంగంలో ఉపాధి అవకాశాలు అంశంపై స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని, జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ని ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం సాసా కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులతో నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా పర్యావరణ రంగంలో స్వయం ఉపాధి, వ్యవస్థాపకత, ఆవిష్కరణలను బలోపేతం చేయడంపై యువతకు అవగాహన కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. విద్యార్థులకు ఆయా అంశాలపై వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించాలన్నారు. శనివారం విజ్ఞాన మందిరంలో జరిగే కార్యక్రమంలో జిఎంసి స్టాల్స్ ని ఏర్పాటు చేస్తుందని, అందులో ఆయా డిపార్ట్మెంట్ల నుండి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలను ప్రతిబింబించేలా నమూనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏపిపిసిబి, ఎస్సీ కార్పొరేషన్, ఎస్ఈఈడిఏపి, మెప్మా, విద్యాశాఖ, ఏపిసిపిడిసిఎల్, అగ్రికల్చర్, హార్టి కల్చర్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారులు, ఐటిసి ఫినిష్ నారాయణ, జిఎంసి డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# 21 న జిడిసిఎంయస్ నూతన గోదాము, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (జిడిసిఎంయస్) ఆధ్వర్యంలో నరసరావుపేటలో నిర్మించిన నూతన భవన సముదా యాన్ని రైతుల ప్రగతికి అంకితం చేసే కార్యక్ర మం డిసెంబర్ 21న జరగనుంది. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వివరాలు వెల్లడించారు. చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయకత్వంలో సాగుతున్న ఈ సంస్థ, రైతుల సంక్షేమాన్ని ధ్యేయంగా చేసుకుని సహకార రంగంలో కృషి చేస్తోంది. నరసరావు పేట - సత్తెనపల్లి రోడ్డులోని జిడిసిఎంయస్ కార్యాలయ ప్రాంగణంలో 4 ఎకరాల విస్తీర్ణమైన స్థలంలో రూ. 5.56 కోట్ల వ్యయంతో నిర్మించిన 2600 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదా ము, షాపింగ్ కాంప్లెక్స్, ప్రహరీ గోడ తదితర సౌకర్యాలను కలిగిన ఈ భవన సముదాయాన్ని డిసెంబర్ 21వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. జిడిసిఎంయస్ నూతన భవన సముదాయం నిర్మాణం ఆనంద దాయకమని, ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. విశాలమైన స్థలం, భవన నిర్మాణాలు కూటమి ప్రభుత్వ సహాయ సహకారాలతో సాధ్యమయ్యాయని పేర్కొన్నారు."అందరి కోసం ఒక్కరూ - ఒక్కరి కోసం అందరూ అనే సహకార స్ఫూర్తితో రైతుల ఆధారమైన ఈ సంస్థ కొత్త మైలురాయిని సాధిస్తోంది. సహకార సంఘం సభ్యులు, రైతులు, సభ్యులు, ప్రజలు ఈ శుభకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సాదరంగా ఆహ్వానించారు.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం

### - డీఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి



**మంగళగిరి మేజర్ న్యూస్ :** క్రీస్తు బోధనలు అనుసరణీయమని డీఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి అన్నారు. నగరంలోని ఇందిరానగర్ యూపీహెచ్ సీ ఆధ్వర్యంలో గురువారం సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన వేడుక సభకు హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా డీఎంహెచ్ఓ డాక్టర్ కె విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అనంతరం ఆమె మాట్లాడారు. యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని ఇస్తూ ఎన్నో బోధనలు చేశారని, క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమన్నారు. యేసుక్రీస్తు రక్షకుడని తమను రక్షిస్తాడని విశ్వాసుల ప్రగాఢమైన నమ్మకం అన్నారు. మనిషి స్వచ్ఛమైన మనసు కలిగి ఉండి, సేవాగుణం అలవర్చుకోవాలన్నారు. తోటి మనిషికి హాని కలిగించకుండా ప్రభువు చూపిన శాంతి మార్గంలో పయనించాలన్నారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష హెల్త్ సెంటర్లో అన్ని కార్యక్రమాలు, వేడుకలను ఎంతో బాగా చేయడం అభినందనీయమన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే యేసుక్రీస్తును ఆరాధించడం అన్నారు. ఏడాదిలో ఒక్కరోజే క్రిస్మస్ కాదని, యేసుప్రభువును గుండెల్లో, ఇంటిలో చేర్చుకునే వారికి ప్రతిరోజు క్రిస్మస్ అన్నారు. ప్రేమ, కరుణ, జాలి, దయ, క్షమాగుణం, ఓర్పు, సహనంతో కొనసాగిన యేసయ్య సన్మార్గ జీవితం అందరికీ అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎమ్ఓ డాక్టర్ సుజాత, ఎన్సీడీసీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రోహిణి, లెప్రసీ డీపీఎమ్ఓ జోసెఫ్, కుప్పురావు కాలనీ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రేమ విందు కార్యక్రమాలు జరిగింది.

# నవీన్ రెడ్డికి ఘన సత్కారం



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో, గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా కొలకలూరు గ్రామం వేదికగా రైతు సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విస్తరణ సంచాలకులు, అంగ్రూ, డా॥ జి శివనారాయణగారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిలాల్లో ఉన్న ప్రధాన పంటలలో వివిధ మోడల్స్ ని ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. గుంటూరు మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన ఆదర్శ రైతు వంగా నవీన్ రెడ్డి కి ఘన సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు, 60 మంది ఆఖరి సంవత్సర వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశభక్తితో, నైతిక విలువలతో ముందుకు నడవాలి






**వినుకొండ మేజర్ న్యూస్:**నీతి, నిజాయితీ, ధర్మాన్ని పాటించే వాళ్లు రియల్ హీరోలు రైజ్ ఇండియా విజన్ 2047లో విద్యార్థుల పాల్గొన్నార ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ప్రతి విద్యార్థి నైతిక విలువలు అలవర్చుకొని దేశభక్తితో ముందుకు నడవాలని ప్రభుత్వ చీఫ్ విప్ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక లయోలా స్కూల్ ఆవరణలో జరిగిన రైజ్ ఇండియా విజన్ 2047 కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దేశభక్తితో విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి వికసిక్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నీతి, నిజాయితీ, దయ, ధర్మం, బాధ్యత, గౌరవం వంటి విలువలను అలవర్చుకొని ముందుకు సాగే వారే జీవితంలో రియల్ హీరోలని వివరించారు. విద్యార్థులను మంచి పౌరులుగా, సమాజానికి సేవ చేసే సంపూర్ణ వ్యక్తిత్వాన్ని అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి నూతన టెక్నాలజీలతో నైపుణ్యాలను సంపాదించి ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రతి విద్యార్థి అర్థం చేసుకొని దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. నైతిక విలువలతో విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రతి ఒక్కరూ భావి భారత పౌరులుగా ఎదగాలని ఆయన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెదరావూరులో సెమీ క్రిస్టమస్ వేడుకలు




**తెనాలి, మేజర్ న్యూస్ :** పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవాసంస్థ సెమీ క్రిస్టమస్ వేడుకలు గురువారం రూరల్ మండలం పెదరవూరులోని సంస్థ ఆవరణలో జరిగాయి. సంస్థ వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా వితంతువులకు నూతన వస్త్రాలు, నిత్యవసరాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనేపూడి అద్యక్షత వహించారు. వితంతువులను ఆదరించిమని, నిన్నువలే నీపొరుగువారిని ప్రేమించమని క్రీస్తు బోధనల్లో ఉన్నాయని దిలీప్ రాజా చెప్పారు . లేనివారికి సహాయం చేయడంలోనే నిజమైన క్రిస్టమస్ దాగివుందని ఆయన పేర్కొన్నారు. సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనేపూడి మాట్లాడుతూ ఇప్పటికి రెండు దశాబ్దాలుగా పెన్నీ మంత్రిత్వ శాఖలు మినిస్ట్రీస్ సచ్చంద సేవాసంస్థ కుష్టుగోగులకు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, వితంతువులకు సహాయం చేస్తునేవస్తుందని తెలిపారు. కార్యక్రమ%శీ%లో సహాయ దర్శకుడు నరేష్ దోనె, ఏషయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్ద లక్ష క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయండి

## మండల తాసిల్దార్ మహమ్మద్. జియావుల్ హాక్



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** మండల తాసిల్దార్ కార్యాలయంలో రైస్ మిల్లర్స్ తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తాసిల్దార్ మహమ్మద్. జియావుల్ హక్ అధ్యక్షత వహించారు. తాసిల్దార్ మాట్లాడుతూ పొన్నూరు మండలంలో మొత్తం ఆరు రైస్ మిల్లుల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో మూడు మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ముగిసినందున తిరిగి రెన్యూవల్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.పొన్నూరు మండలంలో లక్ష క్వింటాలు ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు . ఇప్పటివరకు 35 వేల క్వింటాల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా నిబంధనల మేరకు ప్రతి రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు.మిలర్స్ రైతులకు గోతాలు లేవని సాకులు చూపవద్దని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు దాన్యం కొనుగోలుపై ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన ధర్మం రైతు మిల్లర్ష పైన ప్రభుత్వం మీద ఉందన్నారు. రైతులు తొందరపడి దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని సూచి ంచారు. అగ్రిక ల్చరల్ ఏడి వి. రామకోటేశ్వరి మాటా ్లడుతూ మండలంలో ఇప్పటి వరకు 70% శాతం పైన వరి కోతలు పూర్తయ్యాయన్నారు. మరో వారంలో మిగిలిన పంట కూడా చేతికి వచ్చి పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ, మిల్లర్లు సంయుక్తంగా రైతుల వద్ద ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి లక్ష్యాన్ని చేరాలని సూచించారు.ఈ సమావేశంలో రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి - సీపీఐ



**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరించే నిర్ణయాన్ని విరమించుకోవాలని సీపీఐ నేత ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. గతంలో జీవోలు 590, 107, 108లను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి నేతలు, ఇప్పుడు మాట తప్పి పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే ఈ వినాశకర విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.

# రాష్ట్ర స్థాయి మట్టికుస్తీ పోటీలో గురుకుల విద్యార్థి ప్రభంజనం



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** రాష్ట్ర స్థాయి మట్టి కుస్తీ పోటీలో మండలపరిధిలోని బోయపాలెం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి సంచలనం సృష్టించారు.వివరాలలోకి వెళ్తే ప్రకాశం జిల్లా లోని కొత్త పట్టణం బీచ్ నందు జరిగిన రాష్ట్ర స్థాయి మట్టి కుస్తీ పోటిలలో పల్నాడు జిల్లా తరపున 9వ తరగతి విద్యార్థి రెంటాల శివ మల్లిఖార్జున అండర్ -17 విభాగంలో ఈ నెల 13,14 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి మట్టికి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ కు అర్హత సాధించాడు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.ప్రభాకర్ మాట్లాడుతూ 2926 జనవరి 2,3,4,5 వ తేదీలలో విశాఖపట్నం లో జరిగే పోటీలలో ఆంధ్రరాష్ట్రం తరపున పాల్గొనటం జరుగుతుంది అని తెలిపారు.ఈసందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, పిఈటి లు వీరయ్య,సిమోను తదితర పాఠశాల సిబ్బంది అభినందించారు.

# వింత ఆకార పాములు సంచారం

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కలుపు మండలం బొమ్మువాని పాలెం గ్రామంలో వింత ఆకారంలో ఉన్న ఉన్న రెండు పాములు గ్రామంలోనికి రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కృష్ణ పరివాహ ప్రాంతమైన బొమ్మువాని పాలెం గ్రామం పొలాల్లోనికి వరద నీరు చేరడంతో విష సర్పాలు గ్రామంలోకి వస్తున్నాయని వారు తెలిపారు. ఈ పాములకు రెండు వైపులా తలకాయలు ఉన్నాయి ఇటువంటి పాములను ఎప్పుడు చూడలేదని స్థానికులు తెలిపారు. వాటిని గోన సంచిలో బంధించి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు .

# గురిబండివారిపాలెం కాలనీ సమస్యలు పరిష్కరించాలి

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం గుది బండి వారి పాలెం హౌసింగ్ కాలనీ లో అంతర్గత రోడ్లు మురుగు కాలువలు నిర్మాణం చేపట్టాలని కోరుతూ కాలనీవాసులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో వి విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎంపీడీవోతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్లస్థలం ఇంటి నిర్మాణానికి సహాయం చేసిందని సంతోషపడాలో వసతులు లేక అవస్థలు పడుతూ విచారపడాలో అయోమయంలో ఉన్నామని పేర్కొన్నారు. అంతర్గత రోడ్లు లేకపోవడం వల్ల వర్షాకాలంలో బురద తో నడక నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం దోమల మందు చల్లే నాధుడు కూడా లేరని తెలిపారు. తాచుపాములు వంటి విష పురుగులతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటు కాలం గడుపుతున్నామని చెప్పారు. అసంపూర్తి గా ఉన్న ఇళ్లలో బయట నుంచి వచ్చిన యువకులు అసాంఘిక కార్య కలాపాల వలన ఆరు గంటల దాటితే మహిళలు బాలికలు బయటికి రాలేకపోతున్నారు. రోడ్లకు తాత్కాలికంగా గ్రావెల్ తోలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి గడ్డి మందు కొట్టాలని లైట్లు మాడిపోయిన చోట లైట్లువేయించే విధంగా చర్యలు తీసుకుంటామని సమస్యను పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీలత దర్గా రెహనా పద్మ యశోద షేక్ బాషా ఎం నాగరాజు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పనిగంటల పెంపుపై నిరసన

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** శాసనసభ ఆమోదించిన పని గంటల పెంపు చట్టాన్ని వ్యతిరేకిస్తూ కొల్లిపర పంచాయతీ కార్మికులు బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కొల్లిపర ఏరియా నాయకులు ములక శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికుల శ్రమని మరింత దోపిడీ చేయడం కోసం ఈ చట్టాన్ని చేశారని కార్మిక వర్గం ఇలాంటి విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం బిల్లు ప్రవేశపెడితే బిల్లును ఓడించాల్సిన వైసిపి వ్యతిరేకంగా ఓటు చేయకుండా వాకౌట్ చేయటం ఎవరికోసమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కార్మిక కోడ్ లో భాగంగా ఇలాంటి సవరణలు ప్రవేశపెడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు భవనారాయణ, కార్మికులు జి. సుందర్రావు ఎం. రమేష్, దీనమ్మ సుజాత మరియమ్మ ఏసు పాదం పిచ్చయ్య కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ ఫిర్యాదులు పరిష్కరిస్తాం

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరిస్తామని తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ అన్నారు. బుధవారం కొలిపర మండలంలోని దావులూరు దావులూరు పాలెం అత్తాట గ్రామాల్లో గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. గ్రామస్తులు, అర్జీదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సమగ్ర నివేదిక అందించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సిద్ధార్థ ఆయా గ్రామాల వీఆర్వోలు విఏవోలు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ మెన్ గుండెపోటుతో మృతి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి -తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లిలో విద్యుత్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న సురేంద్ర (53) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు కలరు. గత నాలుగేళ్ల క్రితం అమరావతిలోని దొండపాడులో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై వచ్చి తాడేపల్లిలో లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. లైన్ మెన్ సురేంద్ర మృతికి పలువురు విద్యుత్ శాఖ అధికారులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## నూతన సాంకేతికతతో పొదుపు సొమ్ముకు భద్రత

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** మహిళల పొదుపు సొమ్ము భద్రత చేకూర్చేందుకు కూటమి ప్రభుత్వం నూతన సాంకేతికను తీసుకువచ్చిందని వెలుగు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శివప్రసాద్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కొలిపర లో మన డబ్బు మన లెక్క అంటూ డ్వాక్రా మహిళలు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పొదుపు మహిళల ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా ఉంచేందుకు ప్రభుత్వము నూతన యాప్ రూపొందించిందని ఆ యాప్ లో డ్వాక్రా మహిళల పొదుపు ఖర్చులు నిల్వ నమోదు చేస్తారన్నారు. జిల్లాలో కొల్లిపర మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమవరం పద్మావతి ఎంపీడీవో విజయలక్ష్మీ ఏపీఎం పద్మావతి డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ విధానంతో రసాయన ఎరువుల తగ్గింపు

**కొల్లిపర, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రసాయన ఎరువుల వినియోగం తగ్గించు కోవచ్చునని జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ సునీతా పేర్కొన్నారు. గురువారం మండలంలోని మున్నంగి గ్రామంలో జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఆధ్వర్యం లో రైతులకు వరి పంట లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ట్రైనింగ్ కో ఆర్డినేటర్ సునీతా మాట్లాడుతూ వరి పంట లో అవసరం ఉన్నంత వరకే ఎరువులను వాడాలని సూచించారు. అధిక ఎరువులు వాడటం వలన భూమికి నష్టం చేకూరుతుందని తెలిపారు. రసాయణాలు వాడకం వలన కాన్సర్ రోగులు ఎక్కువ అవుతున్నారని రసాయన ఎరువులకు బదులు జీవన ఎరువులు వాడాలన్నారు. రైతులు తమ పొలాల్లో పంట వ్యర్థాలను తగల పెట్టవద్దని సూచించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి మాట్లాడుతూ యూరియా డి.ఏ.పి లకు ప్రత్యామ్నాయంగా ఘన ద్రవ జీవామృతం వాడు కోవచ్చు అన్నారు. ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో అజోల కాషాయలు వాడి వరి పంట పండించ వచ్చు అని వివరించారు.

30 రకాల నవ ధాన్య విత్తనాలు సాగు చేసుకుంటే ఎరువుల అవసరం లేకుండా భూమి కి కావాల్సిన పోషకాలను అందించవచ్చు అని వివరించారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి అధనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన హిందూ సంఘం పెద్దలు



**వినుకొండ మేజర్ న్యూస్:** ఈనెల అనగా డిసెంబరు 21 2025 ఆదివారము జరగబోవు హిందూ సమ్మేళనము కార్యక్రమము విజయవంతము కావాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమానికి అనుసంధానంగా రేపు అనగా 19-12-2025 శుక్రవారం ఉదయము 8 గంటలకు శ్రీ గుంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానము వద్ద నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించటం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు అందరూ మనమంతా హిందువులం బంధువులం అనే నినాదంతో కులాలు, పార్టీలు, వర్గాలు, ప్రాంతాలు, ఆచారాలు వేరైనా మనమంతా కలిసికట్టుగా ఈ బైక్ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరుచున్నాము.

అలానే ఈ బైక్ ర్యాలీలో మనకు తెలిసినటువంటి మిత్రులు బంధువులు మరియు వినాయక మండపములు నిర్వహించే కమిటీల వారు పట్టణంలోని వివిధ కుల సంఘాల పెద్దలు అందరు కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి విచ్చేసి ఈ బైక్ ర్యాలీని మనమందరం కలిసి విజయవంతం చేసుకుందాం.

## నగర సుందరీకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలి - కమిషనర్ అలీం బాషా






**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగర సుందరీకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ అలీం బాషా సూచించారు. గురువారం నగరంలోని కార్పోరేషన్ కార్యాలయం సమావేశ మందిరంలో పారిశుద్ధ్య విభాగం ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, స్వచ్ఛ అంబాసిడర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటీసీ, మారి సమస్త సమన్వయంతో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ అలీం బాషా పాల్గొని మాట్లాడారు. నగరంలోని గృహస్తులు, వ్యాపారులు చెత్తను కాలువల్లో, రోడ్లపై పడవేయకుండా వారి వారి నివాస గృహాల్లోనే తడి -పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఐటీసీ- మారి సంస్థ సమన్వయంతో పారిశుద్ధ్య సిబ్బందికి సాంకేతిక సహకారాన్ని అందించడం జరుగుతుందన్నారు. పొడి చెత్తలో వచ్చే 20 రకాల వ్యర్థాలను వేరు చేయడంతో పాటు అందుకు అవసరమైన యంత్రాలను సమకూర్చడం జరుగుతుందన్నారు. సీసాలు, ఇనుప వస్తువులు, కాగితాలు విడదీసి రీసైక్లింగ్ సంస్థలకు తరలించే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పొడి చెత్తను సంపద కింద మార్చే ప్రక్రియను స్వచ్ఛమిత్ర ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకోసం ఐటీసీ సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, సెక్రటరీ శ్రీనివాసరావు, ఐటిసి, మారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ ఎన్ ఉమాకాంత్, డిప్యూటీ జనరల్ మేనేజర్ సుధా తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర అమెరికా నాట్స్ సాంస్కృతిక సేవా పురస్కారం పొందిన డాక్టర్ సాంబేలు శాంతి బాయి




**మాచర్ల మేజర్ న్యూస్:** విద్యా,సాహిత్యం, సేవా , వాణిజ్య , కళా రంగాలలో విశిష్ట ప్రతిభను కనపరిస్తూ అవిరళ కృషి చేస్తున్న డాక్టర్ సాంబేలు శాంతి బాయి కి ప్రతిష్టాత్మకమైన ఉత్తరా అమెరికా తెలుగు సంఘం సాంస్కృతిక సేవా పురస్కారం వరించింది. ఆమె రచించిన కవితాభ్యుదయం, శాంతి రాజీవం పుస్తకాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తున్నాయని, అదేవిధంగా ఆమె రచించిన తెలుగు తేజం పాట తెలుగు భాష గొప్పతనాన్ని చక్కగా వివరిస్తూ స్వరపరచి పాడారని ఉత్తర అమెరికా తెలుగు సంఘ సభ్యులు అభినందనలు తెలియజేశారు. తాను ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసిన పాఠశాలకు తన సొంత నిధులతోఐదు లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు నిర్వహించినందుకు, వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఉచిత జాబ్ మేళా నిర్వహణ, తలసీమియా పిల్లలకు ఉచిత రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కోసం విన్ విన్ సీడ్ పాలసీ, మహిళలకు ఉచిత వృత్తి శిక్షణా నైపుణ్య తరగతుల నిర్వహణ, అనాధాశ్రమ నిర్వహణ ఎన్ని పనులు ఒక స్త్రీ మూర్తి నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఎక్స్ ఎమ్మెల్సీ మరియు కార్యక్రమ అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు ఆమెను అభినందించారు. నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షులు శ్రీహరి మందాడి మరియు వివిధ రంగాల నిష్ణాతులు, విద్యావేత్తల సమక్షమున ఈ పురస్కారము అందుకున్నారు. ఆమెకు ఈ ఉత్తర అమెరికా సాంస్కృతిక సేవా పురస్కారం లభించడం ఎంతో సంతోషిదాయకమని ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులు తన్నీరు నరసింహారావు, రంజిత్, రావూరి లక్ష్మి తదితరులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** కార్మికుల సేవలు వెలకట్టలేనివని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి కడియాల శివప్రసాద్ అన్నారు.గురువారం పెద్దకూరపాడు పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, పంచాయతీ సిబ్బంది మొత్తం 30 మందికి రగ్గులను అందజేశారు.ఈ సందర్భంగా పెద్దకూరపాడు మేజర్ పంచాయతీ సర్పంచ్ గుడిపూడి రాజు మాట్లాడుతూ చలికాలం నేపథ్యంలో గ్రీన్ అంబాసిడర్లు,పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి రగ్గులను సమకూర్చడం అభినందనీయమన్నారు.ఇటీవల 75 తాళ్లూరులో తండ్రిని కోల్పోయిన చిలుకూరి పరమేశ్వరి, శ్రీలక్ష్మి చదువు మధ్యలో నిలిచిపోకుండా వారిని దత్తత తీసుకొని చదివించడం, సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉయ్యూరి శ్రీవ్యాల్ దత్తత తీసుకొని 35 లక్షలతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విద్యాభివృద్ధికి స్ఫూర్తి ఫౌండేషన్ అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమన్నారు.

## సచివాలయాల్లో అలసత్వానికి చెక్

- అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే అరవింద్ బాబు
- ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవు.



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ సచివాలయాన్ని నరసరావుపేట ఎమ్మెల్యే చదలాడ అరవింద్ బాబు గురువారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ముందస్తు సమాచారం లేకుండానే సచివాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే, సిబ్బంది హాజరు, సమయపాలన, ప్రజలకు అందుతున్న సేవలపై క్షుణ్ణంగా విచారణ చేపట్టారు. సచివాల యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ సేవల రికార్డులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. కొందరు సిబ్బంది గైర్హాజరు, సేవలలో జాప్యం వంటి అంశాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి లబ్ధిదారు కి చేరాల్సిందేనని స్పష్టం చేశారు. ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించా రు. సచివాలయాలు ప్రజాసేవ కేంద్రాలే గానీ నిర్లక్ష్యానికి వేదికలు కాదని వ్యాఖ్యానించారు. ప్రజలకు అన్ని సేవలు పారదర్శకంగా, సమయా నికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల ని, ఏమైనా లోపాలు పునరావృతమైతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే స్పష్టంచేశారు.

# రాష్ట్రంలో పులి శ్రీనివాసులుకే 1 ర్యాంక్

## 11,348 ఈ-ఆఫీస్ ఫైల్స్ ని అతి తక్కువ సమయంలో పరిష్కరించిన జీఎంసి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయిలో కార్పోరేషన్ల కేటగిరిలో 11,348 ఈ-ఆఫీస్ ఫైల్స్ ని అతి తక్కువ సమయంలో, అధిక సంఖ్యలో పరిష్కరించి, మొదటి స్థానాన్ని దక్కించుకున్న గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం రాష్ట్ర పురపాలక ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ రాష్ట్ర సచివాలయంలో ఈ-ఆఫీస్ ఫైల్స్ పరిష్కారంపై రాష్ట్ర స్థాయిలో కమిషనర్ల ర్యాంక్ నివేదికని ప్రకటించారు. ఫైల్స్ నిర్వహణ, పరిష్కారంలో పారదర్శకతకై రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ-ఆఫీస్ వినియోగంలో రాష్ట్ర స్థాయిలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు 1 రోజు 6 గంటల వ్యవధిలేనే అధిక మొత్తంలో ఎక్కువ ఫైల్స్ ని పరిష్కరించి రాష్ట్రంలోని నగర కమిషనర్లలో మొదటి స్థానంలో ఉన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో నగరపాలక సంస్థ విభాగాల నుండి మ్యానువల్ ఫైల్స్ నిర్వహణకు అధికారులు, సిబ్బంది అలవాటు పడి ఉన్నారని, ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బందికి అనేక మార్లు అవగాహన కల్గించి, పూర్తి స్థాయిలో అన్ని ఫైల్స్ ఈ-ఆఫీస్ ఫైలింగ్ విధానాన్ని నూరు శాతం అమలులోకి తెచ్చామన్నారు. ఈ-ఆఫీస్ లో ఫైల్స్ వలన పరిపాలన పారదర్శకత, ఫైల్స్ ని దీర్ఘకాలం పక్కాగా రికార్డింగ్, ఆర్థిక నష్టాల నియంత్రణతో పాటు ప్రజలకు తమ ఫైల్ ట్రాకింగ్ ద్వారా ఏ స్థాయిలో తెలుసుకోవడం తేలికగా ఉంటుందన్నారు. అలాగే నగరపాలక సంస్థలో కొంత మంది అధికారులు, సచివాలయ కార్యదర్శుల వద్ద ఫైల్స్ కొంత జాప్యం జరుగుతుందని గుర్తించామని, రానున్న కాలంలో ప్రజలకు మెరుగైన సేవలు వేగంగా అందించేలా ఫైల్స్ పరిష్కార వేగవంతంపై చర్యలు తీసుకుంటామన్నారు.

# మానవత్వం చాటుకున్న సీఐ వెంకటరమణ

## ఆయన చూపిన మార్గంలో నడిచి 15 మంది పోలీసు ఉద్యోగాలకు ఎంపిక



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణ సీఐ వెంకటరమణ వందమందికి పైగా నిరుపేదలైన విద్యార్థి విద్యార్థులకు నెల్లూరులో ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసి తన మానవత్వం చాటుకున్నారు. ఆ కోచింగ్ తీసుకున్న వారిలో 12 మంది కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. ఎంపికైన వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. అంతేకాకుండా సిఆర్పిఎఫ్, సిఐఎస్ఎఫ్, గ్రూప్ డి కి కూడా కొందరు ఎంపికయ్యారు. ఎంపికైన వీరందరూ గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీలో సీఐ వెంకటరమణ ను ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సీఐ వెంకటరమణ వలనే నా జీవితానికి ఒక ఉద్యోగ దారి దొరికింది అని వారు అన్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ కటిక పేదరికం అనుభవించి పేదరికంలో కూడా ఎంతో పట్టుదలతో ఎస్సై ఉద్యోగం సాధించి ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. నా మాదిరిగా పేదరికంలో ఉన్న విద్యార్థులకు నా వంతు సాయం చేయడం కోసం ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసి నా వంతు కృషి చేశాను. ఇందులో భాగంగా ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వంకీ పెంచలయ్య తన వంతు సహకారంగా నెల్లూరులో ఉన్న తన ఇంజనీరింగ్ కాలేజీని ఉచితంగా వేద విద్యార్థులకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే నాతోటి సహచరులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అన్ని రకాల శాఖల అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యార్థి దశ నుండే కఠోర కృషి చేయాలని అప్పుడే మీ కలలు సాకారం అవుతాయని ఆయన అన్నారు.

# స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్‌లో గుంటూరు నగరానికి గర్వకారణంగా లామ్ నవమిరెండు బంగారు, ఒక వెండి పతకాలతో ఘన విజయం



**పాతగుంటూరు మేజర్ న్యూస్ :** బాపట్ల పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించిన స్టేట్ మాస్టర్ అథ్లెటిక్ స్పోర్ట్స్ ఈవెంట్లో గుంటూరు నగరానికి చెందిన యువ అథ్లెట్ లాం నవమి అద్భుత ప్రదర్శనతో పతకాల పంట పండించారు. ఈ పోటీల్లో ఆమె లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు సాధించడంతో పాటు మరో విభాగంలో రెండో స్థానం సాధించి ఒక వెండి పతకం కైవసం చేసుకున్నారు.రాష్ట్రస్థాయి పోటీల్లో ఇంత గొప్ప విజయాన్ని సాధించిన సందర్భంగా గుంటూరు నగరంలోని ఆమె నివాసం వద్ద లాం వమిని కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు, స్థానికులు ఘనంగా సత్కరించారు. పూలమాలలు వేసి శాలువాలతో సన్మానిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లాం నవమి మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పతకాల పంట సాధించడం తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. నిరంతర సాధన, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతదేశాన్ని ప్రతినిధ్యం వహిస్తూ అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించడమే తన పరమ లక్ష్యమని ఆమె ధృఢసంకల్పంతో వెల్లడించారు. గుంటూరు నగరానికి చెందిన యువ క్రీడాకారిణి సాధించిన ఈ ఘన విజయం ఇతర క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# బాలమహోత్సవ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** జి ఆర్ సి ఆర్ కే క్రీడాకారుల సత్తా ప్రోత్సహించి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభగలగిన క్రీడాకారులను వెలికితీసే లక్ష్యంలో సత్తెనపల్లి జడ్పీ హైస్కూల్లో గత రెండు రోజులుగా వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ నిర్వహించిన బాల మహోత్సవ్ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, రన్నింగ్ క్రీడల్లో పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కే శ్రీచైతన్య పాఠశాల చాటింది. అండర్-17 వాలిబాల్ బాలుర, బాలికలు విభాగంలో ప్రథమంగా నిలిచింది. అండర్ 17 కబడ్డీ బాలుర విభాగంలో విన్నర్స్ నిలిచింది. అండర్-17లో 100 మీటర్ల పరుగు పందెంలో శేషసాయి, అండర్-14 బాలుర విభాగంలో షేక్ రియాజ్లు ప్రథమంగా నిలిచారు. జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య పాఠశాల నిర్వాహకులు గుత్తా రాము, ప్రతిభ చాటిన క్రీడా జట్లకు షీల్డ్, నగదు బహుమతులను విజ్ఞాన్ క్రీడల నిర్వాహకులు కల్నల్, ప్రొఫెసర్ నాగభూషణ్ అందించారు.






# హక్కులపై మైనార్టీలు అవగాహన పెంచుకోవాలి

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** భారతదేశంలో మైనార్టీ హక్కులపై అవగాహన పెంచుకుని వాటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. ముర్తుజా నగర్ లో మైనార్టీ దినోత్సవం నిర్వహించి మాట్లాడుతూ ఇజాబ్ ధరించిన నుస్రత్ పర్వీన్ వైద్యురా లుపై బీహార్ సీఎం నితీష్ కుమార్. ప్రవర్తించిన తీరుపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జరిగిన ఘటన నుతీవ్రంగా ఖండించాలని అన్నారు. మైనార్టీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాజ్యాంగానికి లోబడి హక్కులు పొందుతూ బాధ్యతల ను నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ రషీద్, షేక్ హుస్సేన్, పీ మస్తాన్ వలి. షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసీక్యూటర్ కు శుభాకాంక్షలు

### - పిడుగురాళ్ల బార్ అసోసియేషన్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణములోని 13వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు కు అడిషనల్డిస్ట్రిక్ట్ కోర్టు కు అడిషనల్ పబ్లిక్ ప్రాసీక్యూటర్ ( ఏ పి పి ) గా నరసరావుపేట పట్టణము నకు చెందిన సీనియర్ న్యాయవాది జివిఎస్ ప్రసాద్ నియమితులు అయిన సందర్భంగా గురువారం రోజు నరసరావుపేట కోర్టులో వారిని కలసిన పిడుగురాళ్ల కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు అనంతరం వారి ఫీస్ లో కలసి వారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేయడమైనది. ఈ సందర్భంగా పిడుగురాళ్ల కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమదన కుమారస్వామి మాట్లాడుతూ.. మా ప్రియతమ మిత్రులు ఇంకా చాలా ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామని చెప్పినారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల కోర్టు మాజీ ప్రెసిడెంట్ దార చెన్నయ్య, మరో సీనియర్ న్యాయవాది పిడుగురాళ్ల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఉడతా కోటేశ్వరరావు, మరో న్యాయవాది మెరుగుమల్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75తాళ్లూరు అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో కాశి అన్నపూర్ణేశ్వర విశ్వేశ్వర స్వామి ఆలయములో గురువారం భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వేద పండితులు ఆదిత్య శర్మ,నుదురుపాటి హనుమంతల శర్మల ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకములు, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ప్రారంభించి శివలింగానికి ఏకాదశి రుద్రాభిషేకాలు, పంచామృత అభిషేకములు, పాలాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ నిర్వాకులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# డిసెంబర్ 21 ఆదివారం పోలియో చుక్కలు వేయించండి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురుజాల నియోజకవర్గం లోని చిన్నారుల తల్లిదండ్రులకు బిగ్ అలర్ట్ ఈనెల 21న పల్స్ పోలియో చుక్కలు ప్రభుత్వం నిర్వహించనున్నట్లు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కల్ని తప్పకుండా వేయించాలని, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. గురజాల నియోజకవర్గం లోని ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 21 పోలియోధనం సందర్భంగా పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఆరోజు పలు కారణాలవల్ల పోలియో చుక్కలు వేయలేకపోయినా పిల్లలకు తిరిగి డిసెంబర్ 22, 23 తేదీలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ఆరోగ్య కార్యకర్తలు నియోజకవర్గంలోని అన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా పోలియో చుక్కలు వేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. భారతదేశం పోలియో రహిత దేశం అయినప్పటికీ మళ్లీ పోలియో రాకుండా ఉండేందుకు తగు ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# ఖబరాస్తాన్ అభివృద్ధి కమిటీ ఆర్థిక సహాయం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక నరసరావుపేట పట్టణం లోని 11వ వార్డు 60ఫీట్ రోడ్డు లోని జండా చెట్టు వద్ద నివసిస్తున్న షేక్ మహమ్మద్ రఫీ మరియు మస్తాన్ బి దంపతులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఒక కుమార్తె మరియు ఒక కుమారుడు కాగా కుమారుడైన షేక్ అసి మస్తాన్ గత కొంతకా లంగా కిడ్నీ వ్యాది వల్ల తీవ్ర అనారోగ్యం తో మరణించడం జరిగినది. షేక్ మహమద్ రఫీ మరియు మస్తాన్ బి దంపతులకు అతను ఒక్కడే కొడుకు మరియు బంధువులు ఎవ్వరూ లేకపోవడం తో పరిస్తితి తెలుసుకున్న అనం తరం స్థానిక నరసా రావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు సహాయ సహకారాలతో నరసరావుపేట ఖబరాస్తాన్ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ షేక్ మీరా వలి మరణించిన వ్యక్తి కి మట్టి ఖర్చుల నిమిత్తం రూ 4000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్ర మంలో షేక్ అబ్దుల్ గఫార్, నరసరావు పేట మాజీ కౌన్సిలర్, షేక్ భాష జానీ, షేక్ మాబు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నా రు.

# మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేయటం వెంటనే ఆపాలి సిపిఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి మెడికల్ కళాశాల వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ, మెడికల్ కళాశాలను పిపిపి విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతుల్ని కొనసాగించాలని, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, మెడికల్ కళాశాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ జి, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, జిల్లా సమితి సభ్యులు షేక్ హుస్సేన్, గురజాల నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తెలనాకుల సత్యనారాయణ, బుర్రి కృష్ణారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు వెంకటరావు, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి మహంకాళి సుబ్బారావు, ఏఐఎస్ ఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రావు, పిడుగురాళ్ల మండల సిపిఐ కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, సిపి పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా, రైతు సంఘం నాయకులు ఉలవల రాము, సిపిఐ మండల మహిళా విభాగం నాయకురాళ్ళు షేక్ మీరాభి, షేక్ మున్ని, ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు, విద్యార్థి నాయకులు, సిపిఐ పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తమ నిరసన తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పిడుగురాళ్ల రూరల్ ఎస్సై మోహన్, ఏ ఎస్ ఐ హనుమంతరావు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# గణపవరం పీహెచ్ సీ లో సస్పెండ్ అయిన వారు తిరిగి విధుల్లోకి

## ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర అసోసియేషన్ కు అభినందనలు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** కేవలం 15 రోజుల వ్యవధిలోనే పీహెచ్ సీలో సస్పెన్షన్‌కు గురైన 11 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకునేలా ఉత్తర్వులు జారి చేయించి ఘన విజయానికీ పూర్తిగా అలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర అధ్యక్షులవారి నాయకత్వములోని ఏపీ ఎన్జీ జీవో సంఘానికి, దక్కుతుంది. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో సంఘం చూపిన నిబద్ధతకు ఇది స్పష్టమైన నిదర్శనమని ఎన్జీ జీవో అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. డిసెంబరు 3వ తేదీన రాష్ట్ర కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ,వారు గణపవరం పీహెచ్సీని సాయంత్రము 5.30 గంటల తరువాత కస్మికంగా సందర్శించిన సందర్భంలో సిబ్బంది అందుబాటులో లేరనే కారణం చూపి పిహెచ్ సి లో పని చేస్తున్న 12 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగింది. ఈ సంఘటన వైద్య ఆరోగ్యశాఖ చరిత్రలోనే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర అలజడిని రేపి ఉద్యోగులను ఆందోళనకు గురిచేసింది. ఈ విషయంపై స్పందించిన ఘంటసాల శ్రీనివాసరావు, ఏపీ ఎన్జీ జీవో అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు వారు, అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర అధ్యక్షుల వారి దృష్టికి తీసుకువెళ్లగా, వారు వెంటనే స్పందించారు. రాష్ట్ర కమిషనర్ తో చర్చలు జరిపి వ్యాస్తవ పరిస్థితిని వివరించారన్నారు. ఈ సంఘటన ఉద్యోగుల ఐక్యత, సంఘ బలం, సమిష్టి పోరాట స్ఫూర్తిని ప్రతిబింబిస్తోంది. సంఘం వెంటే ఉద్యోగులు ఐక్యంగా నిలబడితే ఏ అన్యాయాన్నైనా ఎదుర్కొని న్యాయం సాధించవచ్చని మరోసారి రుజువైంది. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీ జీవో సంఘ రాష్ట్ర అధ్యక్ష – ప్రధాన కార్యదర్శులు అలపర్తి విద్యాసాగర్ కి, డివి రమణకి గణపవరం పీహెచ్సీ సిబ్బంది తరపున, పల్నాడు జిల్లా, గుంటూరు జిల్లా ఏపీ ఎన్జీ జీవో సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నామనీ. ఏపీ ఎన్జీ జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఏ. శ్యాంసుందర్ శ్రీనివాస్ లు తెలిపారు.

# 23 వ ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్టమస్ పోస్టర్ ఆవిష్కరణ



**తెనాలి మేజర్ న్యూస్ :** స్థానిక బస్ స్టాండ్ సెంటర్ వద్ద సేవా రత్న సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఈ నెల 23 వ తేదీన గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు మాస్ వ్యస్థాపకులు సుద్దపల్లి నాగరాజు తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక గౌతమ్ గ్రాండ్ హొటల్ లో సెమీ క్రిస్మస్ వేడుకల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దైవజనులు పినపాటి జాన్ పాల్, సల్మాన్ లు మాట్లాడుతూ గత 23 ఏళ్లుగా సెమీ క్రిస్మస్ నిర్వహిస్తూ పేదలను ఆదుకునేందుకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆపదలో ఉన్నవారిని, ఆదరణ లేనివారిని ఆదుకోవడం క్రీస్తు నేర్పిన మార్గమని అన్నారు. నిర్వాహకులు సుద్దపల్లి నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఏటా తెనాలిలో ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీస్తు యొక్క ప్రేమ, దయ, జాలి వంటి గుణాలు ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఇందుకు సహకరిస్తున్న మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీజేఆర్ కమిటీ అధ్యక్షులు మేకల సురేష్ జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ విలియం కెరి, కెకేఎస్కే ఎస్ కె విద్య సంస్థల సీఈవో డాక్టర్ కత్తెర డేవిడ్, ప్రముఖ న్యాయవాది ఇందుపల్లి రాజారామ్, దళిత నాయకులు అత్తోట శరత్, ఇందుపల్లి రాజా రామ్, పినపాటి సురేష్, అత్తోట శ్యాం, కూచిపూడి మోహన్, కొక్కిలిగడ్డ సునీల్, లింగాల రమేష్, దేవా,కోట్ల దిలీప్, కొలకలూరి కిరణ్, రాయల వినయ్, రావూరి సతీష్, మాస్ నాయకులు పాల్గొన్నారు.

# నాట్స్ ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు షేక్ ఫిరోజ్ బాషా




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** డిసెంబర్ 17వ తేదీ, బుధవారం రాత్రి, గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వేదికగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో జరిగిన జానపద సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, ప్రెసిడెంట్ మందాడి శ్రీహరి, కార్యక్రమ సమన్వయకర్త కెఎస్ లక్ష్మణరావు మాజీ ఎమ్మెల్సీ చేతుల మీదుగా స్థానిక మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల తుమ్మలచెరువు ఉపాధ్యాయుడు షేక్ ఫిరోజ్ బాషాకు నాట్స్ ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈయన విద్యార్థులకు అంకితభావంతో బోధిస్తూ.. విద్యారంగంలో, ఉపాధ్యాయ వృత్తిలో చేస్తున్న విశేషమైన సేవలను, వినూత్నమైన కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుని నాట్స్ సంస్థ ప్రకటించింది. ఇటీవల ఫిరోజ్ బాషాను మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్, స్థానిక గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్ రావు నుంచి ప్రశంసలు అందుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు షేక్ ఫిరోజ్ బాషాను వారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు, యుటిఎఫ్, జనవిజ్ఞాన వేదిక సంఘ నాయకులు గుబ్బా విజయ సారధి, షేక్ ఖాసింపిరా, షేక్ జమాల్, నరమాల హనుమంతరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. మరియదాస్, కె వి ఎస్ ఎన్ ప్రసాద్, డి శ్రీనివాసరావు, సాయిబాబు, మేడమ్ ఏడుకొండలు, మస్తాన్వలి, రాజశేఖర్, పి నాగేశ్వరరావు, సాముల హనుమంతరావు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు శిక్షణ




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గురువారం రైతులకు పూర్వాభ్యాస గుర్తింపు (RPL) శిక్షణ కార్యక్రమంలో భాగంగా సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె అమల కుమారి పాల్గొని, ప్రకృతి వ్యవసాయం అవసరం, ప్రాముఖ్యతతో పాటు ప్రకృతి వ్యవసాయంలో పాటించాల్సిన రాజీలేని సూత్రాలను రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం కాపాడుకోవడంతో పాటు ఖర్చులు తగ్గి, రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఆమె తెలిపారు. జిల్లా శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి యం. అరుణ మాట్లాడుతూ... సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంపొందించుకోవాలంటే పచ్చిరొట్ట పైర్లు వేసుకోవడం, పంట అవశేషాలను కాల్చకుండా కుళ్ళబెట్టాలని సూచించారు. జీవన మందుల వినియోగం వల్ల రసాయన మందుల వాడకం సుమారు 20 శాతం వరకు తగ్గుతుందని, నేలలో సేంద్రీయ కార్బన్ పెంచుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. దుక్కిలో వేపపిండి వినియోగం ద్వారా నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లు, అలాగే నేలలో కోశస్థ దశలో ఉన్న పురుగులను నియంత్రించవచ్చని వివరించారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు అహ్మద్, గ్రామ నాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హసీనా, పురుషోత్తం కిరణ్ రైతులు పాల్గొన్నారు.

# ప్రేమ..శాంతి.. సమాధానం ఇదే క్రిస్మస్ సందేశం

## లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ప్రేమ...శాంతి...సమాధానం ఇదే క్రిస్మస్ సందేశమని, నిన్ను నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమిస్తూ ఒకరినొకరూ ప్రేమగా ఉండాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా సత్తెనపల్లి పరివర్తన మానసిక ఆశ్రమ పాఠశాల్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో వారు మాట్లాడారు. . మానసిక ఆశ్రమ పాఠశాల చిన్నారుల నడుమ సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈనేపథ్యంలో పాఠశాల నిర్వాహకుడు కొరబండి కిషోర్ కు 25 కిలోల బియ్యం బస్తాను ఆయన అందజేశారు. సీయోను లూథరన్ చర్చి పాస్టర్ గంగోలు దయానందం పేర్కొన్నారు. అనంతరం క్రిస్మస్ కేకులు కోసి పలువురికి పంపిణీ చేశారు. చిన్నారులకు మిఠాయిలు, అల్పాహారం పంపిణీ చేసి అన్న సంతర్పణ నిర్వహించారు ఈనేపథ్యంలో పాస్టర్ గంగోలు దయానందంను పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, సీనియర్ నాయకులు యెల్లినేడి రామారావు, జూపల్లి పాల్, కొరబండి రాబర్ట్, షేక్ సుభాని షరీఫ్ తదితరుల పాల్గొన్నారు. కంకణాలపల్లిలో..ప్రభువైన యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, క్షమా మార్గములు ప్రపంచ మానవాళికి అనుసరణీయమని కంకణాలపల్లి లూథరన్ చర్చ పాస్టర్ రెవరెండ్ కె. భాస్కరరావు పేర్కొన్నారు. సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి దళితవాడలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొని ప్రసంగించారు...ఈ సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాగళ్ల వెంకయ్య అధ్యక్షత వహించారు. కె.భాస్కరరావు వాక్యోపదేశం చేసి, క్రిస్మస్ కేక్ కట్ చేసారు.ఎస్టీయూ పల్నాడు జిల్లా సీపీఎస్ కన్వీనర్ జెల్ది విజయప్రసాద్ మాట్లాడుతూ క్రైస్తవ్యం అనేది ఒక మతం కాదని, అదొక మంచి మార్గమని తెలిపారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో కంకణాలపల్లి గ్రామ సర్పంచ్ సి.హెచ్ . వన్నూరు , ఎస్ టి యు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కె .సురేష్ బాబు, జిల్లా కార్యదర్శి తురకా రాజు , ఎస్ టి యు సత్తెనపల్లి మండల గౌరవ అధ్యక్షుడు ఎం .అప్పారావు, గ్రామ పెద్దలు కె. పెద నాగభూషణం, ఎస్. మాధవరావు, కె రమేష్,. పి శ్యామ్, పి యేసుపాదం తదితరులు పాల్గొన్నారు.

# అంబటి మురళి కృష్ణ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన వైసిపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



**పొన్నూరు, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన సంతకాల ప్రతులను గురువారం పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త అంబటి. మురళీకృష్ణ ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గం నుండి తాడేపల్లి కేంద్ర కార్యాలయం నుండి పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన సంతకాలను గవర్నర్ కు అందజేస్తామని అంబటి. మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు చింతలపూడి. మురళీకృష్ణ, వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు షేక్. నాజర్, వైయస్సార్సీపి మాజీ మండల అధ్యక్షులు రుద్రపాటి. ఆదిశేషులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్. మౌలాలి, మండల వైయస్ఆర్టియుసి అధ్యక్షులు రుద్రపాటి. నాగేశ్వరరావు, మండల ప్రచార విభాగం అధ్యక్షులు తురిమెళ్ళ రాజశేఖర్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మరియరాణి, షేక్ షరీఫ్ కాలింత సునీల్ , పెరికల చైతన్య, దేవరకొండ గోపి,కాలింత రమేష్,జిల్లా ఎస్సీ సెల్ గుండా బత్తిన శాంసను, పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు చిర్రా అక్కిరెడ్డి, ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రవీంద్ర బాబు , మామిళ్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్లపూడి.శ్యాము, మండల వాణిజ్య విభాగం చెట్టుపల్లి కృష్ణ, బూత్ లెవెల్ ఏజెంట్ పటాన్ దిలార్ భాష, పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి - ఎంపీడీవో విష్ణు చిరంజీవి



18-21కేజీబీవీలో ఉపాధ్యాయుడిగా మారిన ఎంపీడీవో మాచవరం , మేజర్ న్యూస్ . పదవ తరగతిలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని మాచవరం మండలం ఎంపీడీవో విష్ణు చిరంజీవి అన్నారు. సోమవారం పిల్లుట్ల గ్రామంలోని కే.జీ.బీ.వీ. పాఠశాల, అంగనవాడి సెంటర్ ను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఎంపీడీవో విష్ణు చిరంజీవి మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ పాఠశాలను పర్యవేక్షించామన్నారు. కొద్దిసేపు విద్యార్థులతో నేరుగా ఉపాధ్యాయునిగా పనిచేసి విద్యార్థులకు పాఠాలు బోధించారు విద్యార్థులకు పరీక్షా సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే పరీక్ష రాసే విధానం గురించి వివరించారు విద్యార్థులు ఎప్పటికప్పుడు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు అంగన్వాడి సెంటర్ లోని రికార్డులను, విద్యార్థిని విద్యార్థులకు పెట్టే మెనూలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయునీలు,, అంగన్వాడి కార్యకర్త, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## మాచవరం ఎస్ఐగా పవన్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం ఎస్సైగా కే పవన్ కుమార్ సోమవారం బాధ్యత స్వీకరించారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు మొదటిసారి మాచవరంలో పోస్టింగ్ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఎటువంటి అల్లర్లకు పాల్పడవద్దు అని, ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన ఫిర్యాదు చేసేందుకు నేరుగా పోలీస్ స్టేషన్ రావాలని దళారులను నమ్మవద్దని ఆయన అన్నారు ప్రతిరోజు వాహనాలు తనిఖీలు జరుగుతాయని తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని అన్ని రకాల ధ్రువ పత్రాలు లేనిచో ద్విచక్ర వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు . గ్రామాల్లో అక్రమ మద్యం గుట్కాలు అమ్మకాలు జరప రాదని, సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

# నాట్స్ అవార్డు అందుకున్న ఆనంద్

### - కె యస్ లక్ష్మణరావు, నాట్స్ ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డు స్వీకరణ



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** స్వచ్ఛంధ సేవా ద్వారా అనేక కార్యక్రమాలతో పాటు పాఠశాల ను అభివృద్ధి పరచిన వారధి ఫౌండేషన్ అధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు తగరం ఆనంద్ కుమార్ నాట్స్ (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) అవార్డు అందుకున్నారు. బుధవారం రాత్రి గుంటూరు లోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో కన్నుల పండువగా జరిగిన కార్యక్రమంలో నాట్స్ ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్సీ కె యస్ లక్ష్మణరావు చేతులమీదుగా ప్రశంస పత్రం, జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ దంపతులను దుశ్శాలువ తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారధి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా తమ పాఠశాల ను అభివృద్ధి చేయటం తో పాటు చేసిన వివిధ సేవా కార్యక్రమాలను కొనియాడారు. తాను చేసిన సేవలను గుర్తించి ఉత్తమ అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షులు మందాడి శ్రీ హరి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావటానికి ప్రత్యేక కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు కు కృతజ్ఞతలు తెలిపారు.అవార్డు అందుకున్న ఆనంద్ కు యూటీఎఫ్ నాయకులు వట్టెపు నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు,ది మదర్ స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షురాలు నాగెండ్ల సుమతీ రత్నం తదితరులు అభినందనలు తెలిపారు.

# క్రిస్మస్ క్యాండిల్స్ ర్యాలీ

### - పాస్టర్ రెవరెండ్ వై ప్రభాకర్ రావు



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో క్రిస్మస్ పండుగను పుర స్కరించుకొని క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించుకుంటున్నారు. మండల కేంద్రమైన మాచ వరం మేజర్ గ్రామపం చాయతీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో క్రీస్తు లోత్రం చర్చి పాస్టర్ రెవరెండ్ వై ప్రభాకర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ క్యారీల్స్ గురువారం నిర్వహించడం జరిగింది. క్రిస్మస్ క్యాండిల్స్ ర్యాలీని పురస్కరించుకొని పాస్టర్ రెవరెండ్ వై.ప్రభాకర్ రావు మాట్లాడుతూ క్రీస్తు నేడు పుట్టెను, నేడు రక్షకుడు మన కొరకు పుట్టి ఉన్నాడు అని గ్రామ పురవీధుల్లో దైవ సందేశాన్ని తెలియజేస్తూ ర్యాలీని నిర్మించాడు జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ అమ్మ సోనీ సోనీ, డెలికేట్ రాగిడి చిన్న సైదులు, పి.సి.సి మెంబర్లు, సంఘ పెద్దలు స్త్రీల సమాజం సండే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గ మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్సై పవన్ కుమార్

**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు సమీపంలోని భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారిని మాచవరం ఎస్సై పవన్ కుమార్ దర్శించుకు న్నారు ముందుగా స్వామివారికి ప్రత్యే క అభిషేకాలు నిర్వహించారు ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టగానే మొట్ట మొదటిసరిగా బుగ్గమల్లేశ్వర స్వామి దర్శించుకుని పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఎస్సై పవన్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో అం దజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

